తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

శుక్రవారం
14 నవంబర్ 2025

పేజీలు : 08

Follow :






## గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, టీఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన

- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి, నవంబర్ 13(జనంసాక్షి) : జిల్లాలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మరియు టిఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత టీజీవోస్ అసోసియేషన్ మలుగు జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, టీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమం కోసం మరి కొన్ని కార్యక్రమాలు చేపట్టి వారికి ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఏలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగం చేసుకునే విధంగా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీవో టీఎన్జీవో భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు వసతులు సమకూరుస్తామని ఉద్యోగుల సంక్షేమానికి కృషి వేస్తామని తెలియజేశారు. టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ భవన నిర్మాణానికి, గృహ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి సీతక్కని కోరడం జరిగింది. భవన నిర్మాణాలకు అనుమతించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సెక్రెటరీ ఏ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు పోలురాజు, మిగతా 9లో..

# తెరుచుకోని పాఠశాల!

- ఇక్కడ విధుల్లో ఉండే ఉపాధ్యాయుడు సెలవు పెట్టడంతో బడికే తాళం !!
- ఏక ఉపాధ్యాయుల పాఠశాలలతో విద్యార్థుల పాలిట శాపం గా మారే...



మంగపేట నవంబర్ 13(జనంసాక్షి) : సాధారణంగా పాఠశాలలకు సెకండ్ శనివారం, ఆదివారం లేక సెలవు దినాల్లో పాఠశాలకు తాళం వేయడం జరుగుతుంది కానీ ఇక్కడ విధులు నిర్వహిస్తున్నటువంటి ఉపాధ్యాయుడు వ్యక్తిగత సంవత్సరాల నిమిత్తం సెలవు పెడితే మాత్రం ఆరోజు కూడా విద్యార్థులకు సెలవుదినంగా మారుతుంది. గురువారం అన్ని రోజులుగా గానే విద్యార్థులు పాఠశాలకు వచ్చారు కానీ పాఠశాల గేటు, తరగతి గదుల తాళాలు తీయకపోవడంతో విద్యార్థులు వెళ్లిపోయారు. ఈ సంఘటన మండలంలోని మోట్లగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని మల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని మోట్లగూడెం గ్రామంలోని గిరిజన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నటువంటి ఉపాధ్యాయుడు వ్యక్తిగత కారణాల చేత సెలవు పెట్టడంతో పాఠశాలకు తాళాలు పడ్డాయి. ఇలా అనేక పాఠశాలలలో ఏక ఉపాధ్యాయుడు ఉండడం వారు వ్యక్తిగత అవసరాల నిమిత్తం సెలవులు పెట్టడంతో పాఠశాలలకు కాలాలు పడుతూనే ఉన్నాయి. కానీ ఈ విషయంపై సంబంధిత విద్య శాఖ అధికారులు మాత్రం వర్క్ అడ్జస్ట్మెంట్ చేయకపోవడంతో విద్యార్థులు ఇళ్లకు వెళ్లవలసిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. ఇలా మారడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తల్లిదండ్రులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. ఈ మోట్లగూడెం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించకుండా వ్యవహరించడం వలన పదుల సంఖ్యలో పాఠశాలకు హాజరైనటువంటి విద్యార్థులు ఇప్పుడు ఏక సంఖ్యకు పడిపోవడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయంపై ఎవరికి చెప్పినా కనీసం పట్టించుకోకపోవడంతో చేసేది ఏమీ లేక తమ పిల్లలు విద్యకు దూరమవుతున్నారని పక్క గ్రామానికి విద్యార్థులను పంపుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.




# వరంగల్ బస్టాండ్ గుంతల్లో పడవ ప్రయాణం!

- పడవ ప్రయాణాన్ని ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
- బిజెపి ఆధ్వర్యంలో వినూత్న నిరసన




వరంగల్ ఈస్ట్, నవంబర్ 13 (జనం సాక్షి): వరంగల్ నగరంలోని వరంగల్ బస్టాండ్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. బస్టాండ్ నిర్మాణం కోసం తీసిన గుంతల్లో నిలిచిన నీళ్లలో పడవ ప్రయాణం అంటూ అందులో పడవలు వేసి వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీల నిర్లక్ష్యం వల్ల వరంగల్ ప్రజలు బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాకతీయుల రాజధాని ఓరుగల్లులో బస్టాండ్ లేకపోవడం సిగ్గుచేటు. కాంట్రాక్టర్లు కమిషన్లపై ఉన్న శ్రద్ధ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి మీద లేదు అని విమర్శించారు. మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మార్క్ ఈ బస్టాండ్ అన్నారు. బస్టాండ్ పనుల్లో నిర్లక్ష్యం, ప్రమాద స్థాయిలో గుంతలు తీయడంతో నీళ్లు నిలిచి స్విమ్మింగ్ ఫుల్ లా మారింది అన్నారు.వరంగల్ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాయల మరాఠీ పార్టీలని గంట రవికుమార్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడకపోవడంతో వరంగల్ ఆత్మగౌరవ పోరాటం మహా ధర్నా- 2 పేరుతో గురువారం బీజేపీ వరంగల్ బస్టాండ్ ఏర్పాటు ప్రాంతంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులకు ఉచిత పడవ ప్రయాణం వినూత్న నిరసన చేపట్టింది. రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కారు.. కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నా.. పట్టించుకోకపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తామంటూ ఇదిగో.. నమూనా బస్టాండ్ అంటూ మాయమాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు. ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు. వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు ఒక్కఅడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూముల్ని కబ్జా చేయడంలో.. సెటిల్‌మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారన్నారు. ఇక వారు ప్రజల బాధలను ఎలా పట్టించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జలగం రంజిత్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు మరియు జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మహిళా మోర్చా పాల్గొన్నారు.



## నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- అభివృద్ధి పనుల బిల్లు చెల్లింపుల కోసం క్షేత్ర స్థాయి సందర్శన....
- ప్లాస్టిక్ విక్రయ దుకాణానికి రూ.50 వేలు పెనాల్టీ....

వరంగల్ ఎంజీఎం, నవంబర్ 13(జనంసాక్షి): నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హెచ్చరించారు.గురువారం నగర పరిధి లోని పబ్లిక్ గార్డెన్ నయీం నగర్ విజయ్ పాల్ కాలనీ తదితర ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్ధవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ పబ్లిక్ గార్డెన్ (శంఖం)ఎదురుగా పైపు లైన్ ఏర్పాటు, నయీం నగర్ ప్రాంతం లో నిర్మిత డ్రైన్, విజయపాల్ కాలనీ లో నిర్మిత సి సి రోడ్డు పనులు పూర్తి చేసిన నేపథ్యం లో బిల్లు చెల్లింపు కోసం కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.కాకతీయ యూనివర్సిటీ క్రాస్ ప్రాంతం లో సందర్శించిన క్రమం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు మిగతా 9లో..

# ప్రైవేట్ పాఠశాలల నిరసన



**చిట్యాల, నవంబర్ 13( జనం సాక్షి):** విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాల భౌతిక దాడికి నిరసనగా గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు వదుప్ప పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ట్రస్మా ప్రైవేటు పాఠశాలల చిట్యాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో నిరసన తెలిపారు. అనంతరం ట్రస్మా గౌరవ అధ్యక్షులు రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ హనుమకొండ లోని డీజే స్మైల్ పాఠశాలలో బుధవారం పీడీఎస్‌యూ నాయకులు చందాల కోసం వెళ్లి పాఠశాల యాజమాన్యంపై భౌతిక దాడి చేయడం హేయనీయమైన చర్య అని ఎద్దేవా చేశారు. విద్యార్థి సంఘాలు చందాల దందా నుంచి విముక్తి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ ఉపాధ్యక్షుడు ఆకుల రమేష్, టేకుమట్ల మండలం ఈసీ మెంబర్ మియాపూర్ హరీష్, జిల్లా మెంబర్ గొల్ల సతీష్ కుమార్ ,బండి సంపత్ రవికుమార్ తదితర కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## బిసి ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌ను విద్యార్థులు వినియోగించుకోవాలి



**నల్లబెల్లి, నవంబర్ 13 (జనంసాక్షి):** బిసి ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ను విద్యార్థులు వినియోగించుకోవాలని బిసి హాస్టల్ వార్డెన్ రాకం రాజేష్ అన్నారు. డి బి సి డి ఓ పుష్పలత ఆదేశాల మేరకు మండలంలోని నారక్కపేట, శనిగరం, రంగాపురం, నందిగామ, మేడపల్లి ఉన్నత పాఠశాలలో, మూడు చెక్కలపల్లి ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు ఫ్లీ స్కాలర్ షిప్ పై గురువారం అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి చదువుతున్న బిసి, ఇబీసీ విద్యార్థులు అర్హులుగా తెలిపారు. గతంలో ఫ్రీ స్కాలర్ షిప్ ఒక వెయ్యి ఉండగా ప్రస్తుత విద్యా సంవత్సరానికి రూ.4వేల కు పెంచినట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు డిసెంబర్ 15 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు కావలసిన సర్టిఫికెట్లు ఆధార్ కార్డు జిరాక్స్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, స్టడీ సర్టిఫికెట్ లను జత చేసి వరంగల్ లోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

### చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ

**చెన్నారావుపేట, నవంబర్ 13(జనం సాక్షి):** విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలనిచెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ అన్నారు. గురువారం మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై స్ఫూర్తి అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విజయం సాధించడానికి క్రమశిక్షణ, సమయం పట్ల నిబద్ధత, నిరంతర కృషి ముఖ్యమన్నారు.విద్యార్థులు చదువుతోపాటు ప్రతిభ, ఆసక్తి, సామర్థ్యాలకు తగ్గట్టు సరైన కెరీర్ ఎంపిక చేసుకోవాలన్నారు.అందుకు అనుగుణంగా పాఠశాల దశనుండే కృషి చేయాలని ఎన్ని ఒత్తిడులు ఎదురైనా లక్ష్యం దిశగా ప్రయత్నాలు చేయాలని కలలు కనడమే కాకుండా వాటి సాకారానికి క్రమశిక్షణతో పట్టుదలతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, ఉపాధ్యాయులుఎస్.సునీత, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఎల్ మొగిలి, కె. మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, బి.రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ దరకాస్తులను త్వరితంగా మంజూరు చేయండి

### నగరంలో అనధికారిక లే ఔట్ లను గుర్తించండి

### టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం




**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 13(జనంసాక్షి):** పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరకాస్తులను త్వరితంగా మంజూరు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగానగరం లో అనధికారిక లే ఔట్ లను గుర్తించాలని అన్నారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాలులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల పరిష్కారం పై మేయర్ సమీక్షిస్తూ పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ కు చెందిన ఎల్ 1 లాగిన్ లో ఉన్న సుమారు 15 వేలు, ఎల్ 2 లాగిన్ లో 2 వేలు, దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఇరిగేషన్, రెవిన్యూ శాఖలతో లింక్ అయి ఉన్న దరఖాస్తులు కాకుండా మిగతా దరఖాస్తులు పరిష్కరించాలని అన్నారు.అనంతరం ఇరిగేషన్,రెవిన్యూ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పెండింగ్ లో ఉన్న దరకాస్తుల ను త్వరితగతిన మంజూరు ఇవ్వాలని అన్నారు. బల్దియా కు సంబంధించిన సుమారు 11 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని నెల రోజు లోగా పరిష్కరించాలని అన్నారు.నగర పరిధిలో అనథరైజ్డ్ లే ఔట్ లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చైన్ మెన్ లు క్షేత్ర స్థాయిలో ప్రతిరోజు చైన్ మెన్ లతో సహా టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి గుర్తించి సమాచారం అందజేసి టి పి ఆర్ నోటీసులు అందజేసి తొలగింపు చేపట్టాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, రవీందర్, ఏ సి పిలు ఖలీల్, రజిత, ప్రశాంత్ తో పాటు టి పి ఎస్ లు, టి పి బి ఓ లు, చైన్ మెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు నిర్మాణం అడ్డుకుంటున్నారని డీపీవోకు పిర్యాదు

### విచారణ చేపట్టిన పంచాయతీ అధికారులు



**భీమదేవరపల్లి నవంబర్ 13 (జనం సాక్షి):** గత మూడు దశాబ్దాల క్రితం కొనుగోలు చేసిన ఇంటి స్థలంలో ఇప్పుడు ఇల్లు నిర్మించేందుకు ప్రయత్నిస్తుండగా కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని వంగర గ్రామానికి చెందిన సట్ల రాజయ్య అనే వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేశాడు.రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో తాను అదే గ్రామానికి చెందిన కనుకమ్మ వద్ద నాలుగు గుంటల ఇంటి స్థలాన్ని 30 ఏళ్ల క్రితం కొనుగోలు చేశాడు.ఇల్లు లేకపోవడంతో ఇప్పుడు నిర్మించేందుకు సిద్ధమవగా కనుకమ్మ బంధువులు గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేసి అడ్డుకుంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారికి (డీపీవో) పిర్యాదు చేసినట్లు రాజయ్య పేర్కొన్నారు.తన స్థలం గ్రామం మధ్యలో ఉందని కొనుగోలు సమయంలో అది ఇండ్ల స్థలంగా ఉండగా రెవెన్యూ అధికారులు 2019లో దానిని వ్యవసాయ భూమిగా మార్చడం ఆశ్చర్యకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అదే ప్రాంతంలో ఉన్న మొత్తం 18 గుంటల భూమిలో చాలా భాగం ఇండ్లుగా ఉన్నదని అలాంటి పరిస్థితుల్లో వ్యవసాయ పట్టాలు ఎలా జారీ చేశారో తాను అర్థం కావడం లేదన్నారు.తమ స్థలాన్ని తమ వ్యవసాయ భూమిలో భాగమని చూపుతూ కొందరు ఇల్లు కూల్చివేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు.డీపీవో ఆదేశాల మేరకు గురువారం మండల పంచాయతీ అధికారి నాగరాజు ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించారు. ఇరువురి వాంగ్మూలాలను సేకరించిన అనంతరం నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపిస్తామని ఆయన తెలిపారు.

# కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

## రైతులను ఆదుకోవడం నేర్చుకో



బచ్చన్నపేట నవంబర్ 13 ( జనం సాక్షి): మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాకుండా ఈ మధ్యకాలంలో తుఫాన్ వల్ల నష్టపోయిన రైతుల వద్దకు వెళ్లి నష్ట పరిహారం కోసం ఆలోచన చేయాలని బి ఆర్ ఎస్ నాయ కులు ఇమ్మడి జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లా డుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవడం ప్రశాం త్ నేర్చుకొ అని , గత నెల చివరి నుండి ఈ నెల మొదలుకొని రెండు తుఫానుల వల్ల జనగాం నియోజకవర్గంలో రైతులు చాలా వరకు నష్టం వాటిల్లి దిగాలుగా ఉంటే వాళ్ల వద్దకు వెళ్లి పరామ ర్శించ కుండా ప్రభుత్వ నుండి రైతులకు ఆర్థిక సాయం అందే విధంగా చూడాల్సిన అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ లీడర్ కొమ్మూ మ్రీ ప్రశాంత్ రెడ్డి అవేమి పట్టించుకోకుండా నిన్న తన పుట్టినరోజు సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఇప్పటికైనా రైతు సమస్య లను పట్టించుకోని వారికి న్యాయం చేయాలని అన్నారు

## తెలంగాణ ముదిరాజ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోడపత్రాల విడుదల

**సారంగాపూర్ నవంబర్ 13,(జనం సాక్షి )**నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం 11వ వార్షికోత్సవం మరియు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో ముదిరాజుల జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించాలని గురువారం కరపత్రాలు పోస్టర్లు విడుదల చేసి పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యాటకరి సాయన్న ముదిరాజ్ నిర్మల్ జిల్లా నాయకులు పాతర్ల హరీష్ ముదిరాజ్ సారంగాపూర్ మండల అధ్యక్షులు బోండ్ల రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు దొడ నర్సయ్య,దొడ భోజన్న, దొడ అనిల్, దొడ దినేష్,సైదు సైదు సాగర్, ముదిరాజ్ సోదరులు పాల్గొన్నారు.



# బీసీ బిల్లు కోసం జాతీయ స్థాయిలో ఉద్యమాలు నిర్వహించాలి



గూడూరు,నవంబర్13(జనంసాక్షి): బీసీలకు రాజ్యాధికారం, జనాభాకు అనుగుణంగా చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదం ద్వారానే సాధ్యమని,దానికోసం జాతీయ స్థాయి ఉద్యమాన్ని నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మహబూబాద్ జిల్లా చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ పిలుపునిచ్చారు.గూడూరు మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం బీసీ ధర్మ పోరాట దీక్షను నిర్వహించారు.ఈ దీక్షలను డాక్టర్ డోలి సత్యనారాయణ హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక ఓటర్లు బీసీ కులాల వారే అనే విషయం పాలకవర్గ ప్రభుత్వాలకు తెలుసని,కానీ వారికి రాజ్యాధికారం ఇవ్వడానికి మాత్రం అంగీకరించడం లేదన్నారు. బీసీ కుల గణన విషయంలో ప్రజలను మభ్యపెడుతూ తప్పుదోవ పట్టించి,వారిని మరిపించి మురిపించే ప్రయత్నం చేయడం తప్పా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు బీసీ కులగణన కలగానే మిగిలిపోయిందని చెప్పారు.స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపునిచ్చిన బీసీ కులాలకు రాజ్యాధికారం కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.మనదేశంలో 1931లో తొలిసారిగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైందని, ఆ సమయంలో మన దేశానికి అన్ని ఆధారాలు లేవన్నారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రతి పదేళ్లకోసారి జనాభా గణన చేపట్టాలని అంగీకరించారన్నారు. అయితే జనం లెక్కల ప్రక్రియ కొనసాగుతుండగా కుల గణన అంశం చర్చకు రాకపోవడం బాధాకరమైన విషయమ న్నారు.75 ఏళ్ళ గడచిన నేటికీ బీసీ కుల గణన చేపట్టడం లేదని విమర్శించారు.దేశ జనాభాలో 75 శాతం మంది బీసీ కులాలకు చెందిన వారే ఉన్నారని,రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్న వారిలో 75 శాతం మంది అగ్రవర్ణాలకు చెందిన వారే కావడం శోచనీయమన్నారు.అగ్రవర్ణాల ఆధిపత్యంతో అణిచివేతకు గురవుతున్న బీసీలంతా ఒకే గొంతుకతో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలు,ఉద్యోగ,ఉపాధి,రాజకీయ రంగాలలో 50 శాతం రిజర్వేషన్లను సాధించుకునే వరకు దశలవారీగా పోరాటాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర ,జిల్లా నాయకులు ముంజాల రాజేందర్,పెద్దకాసు కుమారస్వామి,వేముల వెంకన్న,జెర్రిపోతుల వెంకన్న,పిండ్రాల రాందాసు,పుట్ట ఐలయ్య, పాడిశెట్టి సురేష్ ,సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య, టిడబ్ల్యూజేఏసి జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, బీసీ జేఏసీ మండల చైర్మన్ చీర బిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణు, టీయూడబ్ల్యూజే( ఐజేయు) మండల అధ్యక్షులు గుర్రపు యకాంబ్రం,జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల సత్యనారాయణ,బీసీ జేఏసీ నాయకులు చిలుపూరి వెంకన్న,సమ్మెట సుధాకర్,మాదాసు రమేష్,నూకల ఉపేందర్,బుడిగే సతీష్,చిట్టె వెంకటేశ్వర్లు,గుండెబోయిన మల్లేష్, రాసమల్ల వెంకటేశ్వర్లు, తండా శ్రీహరి,తదితరులు పాల్గొనగా గోపా జిల్లా కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ నిమ్మరసం అందజేసి దీక్షను విరమింప చేశారు.

# జోడేఘాట్ నుండి సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభ జాత



బెల్లంపల్లి, నవంబర్ 13, (జనంసాక్షి)బెల్లంపల్లి పట్టణంలోని భాషెట్టి గంగారాం విజ్ఞాన్ భవన్ లో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ వంద సంవత్సరాల ముగింపు సభ జాత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభ డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు అన్ని రాష్ట్రాలతో పాటు 40 దేశాలకు సంబంధించి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ముగింపు సభ సందర్భంగా రాష్ట్రంలో మూడు జాతాలు నిర్వహిస్తున్నామని, ఈనెల 15న న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి బస్సు జాత ప్రారంభమవుతుందన్నారు. ఈ జాతాకు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే మణికంఠ రెడ్డి నాయకత్వం వహిస్తారని వివరించారు. వీరితోపాటు ప్రజానాట్య మండలి సభ్యులు జాతలో పాల్గొంటారన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాల జిల్లా మూడు నియోజకవర్గాల నుండి 100 బైకులు ఈ జాతాలో పాల్గొంటాయన్నారు. ఈ జాత ఈనెల 15న ఉదయం 11 గంటలకు జోడేఘాట్ లో మొదలై, ఆసిఫాబాద్, రెబ్బెన, తాండూర్, బెల్లంపల్లి, సోమగూడెం, 6:30 నిమిషాలకు ముగుస్తుందన్నారు. జాత కొనసా గుతూ ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి హనుమకొండ, వరంగల్, మహబూబాద్, 21న భద్రాచలంలో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం, పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూరి రామచందర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

## దాడులకు భయపడేది లేదు-యువజన కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం పోతారెడ్డి



నేరడిగొండ నవంబర్13(జనంసాక్షి):ప్రోటోకాల్ లేని వ్యక్తులకు వేదికపై ఎందుకు కూర్చున్నారని అడిగితే కాంగ్రెస్ నాయకులపై దాడి చేయించడం సిగ్గుచేటని బోథ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి మండిపడ్డారు.గురువారం రోజున విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం పోతారెడ్డి మాట్లాడుతూ బుధవారం కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ప్రోటోకాల్ కు సంబంధించి కాంగ్రెస్ నాయకులు అధికారులను అడగగా అక్కడ లబ్ధిదారులు మహిళలు ఉన్నారన్న విషయం మర్చిపోయి కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఏకంగా కుర్చీలు లేపి టేబుల్ లను తన్నుతూ కాంగ్రెస్ నాయకులపై దాడికి పాల్పడటం రౌడీల్లా వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు.ఇక నుండి బోథ్ నియోజకవర్గంలో రౌడీయిజాన్ని సాగనివ్వమని,మరొక్కసారి ఇలాంటి దాడులకు పాల్పడితే యువజన కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని ఊర్లల్లో కూడా తిరగనివ్వరిని హెచ్చరించారు.చేతనైతే అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.

## బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తున్నదే కమ్యూనిస్టు పార్టీ:సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



రామకృష్ణాపూర్, నవంబర్ 13(జనంసాక్షి): బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నది కమ్యూనిస్ట్ పార్టీ అని మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. డిసెంబర్ 26 న ఖమ్మంలో నిర్వహించే సిపిఐ వంద సంవత్సరాల ముగింపు సభకు సంబంధించిన గోడ ప్రతులను స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నాయకులతో కలిసి విడుదల చేసి మాట్లాడారు. నిరుపేదలకు భూములు పంచిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందన్నారు. వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 15 వ తేదీన జోడేఘాట్ నుండి భద్రాచలం వరకు బస్సు జాతను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బస్సుజాతలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెల్సుకోవడం జరుగుతుందని, ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు నలభై దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. జోడేఘాట్ లో ప్రారంభమయ్యే బస్సు జాతను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, పార్టీ కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, ఇతర ముఖ్య నాయకులు ప్రారంభిస్తారని తెలిపారు. బస్సు జాతను, ఖమ్మంలో నిర్వహించే బారి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, మామిడి గోపి, నాయకులు రాములు, దేవానంద్, చందర్, శంకర్, మురళి, పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్ర దినోత్సవం




బెల్లంపల్లి, నవంబర్ 13, (జనంసాక్షి)కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ఆధ్వర్యంలో గురువారం అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. కేవీకే శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయాధికారి సురేఖ, మండల వ్యవసాయాధికారి సృజన, వ్యవసాయ విస్తరణ అధికారి రాంచందర్ ఆధ్వర్యంలో కేవీకే శాస్త్రవేత్త ఎన్ మహేశ్ రైతులకు అధిక సాంద్రత పత్తి సాగు సాంకేతికతపై మార్గదర్శనం చేశారు. ప్రతి ఎకరాకు అధిక మొక్కల సాంద్రతను ఉంచడం ద్వారా దిగుబడులు పెరగడం, నేల సారాన్ని కాపాడడం వంటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం శాస్త్రవేత్త నాగరాజు రైతులకు పత్తి మొక్కల ఎత్తు ఆధారంగా మెపిక్వాట్ క్లోరైడ్ స్ప్రే వాడకం గురించి వివరించారు. పోషక లోప లక్షణాలు. కీటక, వ్యాధి లక్షణాల మధ్య తేడాను వివరించి, సమగ్ర పోషక నిర్వహణ, యాంత్రిక పత్తి కోత మరియు సమగ్ర కీటక వ్యాధి నిర్వహణ పద్ధతులపై రైతులకు సూచనలు ఇచ్చారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిని అవలంబించడం ద్వారా ముఖ్యంగా తేలికపాటి నేలలలో పత్తి దిగుబడులు మరియు ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. జిల్లా రైతులు వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అధిక సాంద్రత పత్తి సాగు సాంకేతికతను అవలంబించాలన్నారు. ఈకార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు ఎన్ మహేశ్, ఎ నాగరాజు, యు స్రవంతి, పి సాధ్వి వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

గాంధారి వనంలో కార్తీక వనమహోత్సవం

## పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చిన పద్మశాలి సంఘం నాయకులు



రామకృష్ణాపూర్, నవంబర్1 3(జనంసాక్షి): నేడు మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి లోని గాంధారి వనంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో కార్తిక మాస వన భోజనాలను నేడు నిర్వహిస్తున్నట్లు కుల సంఘం అధ్యక్షులు వనం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి తెలిపారు. స్థానిక వర్తక వాణిజ్య సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ వన భోజనాలతో పాటు పద్మశాలి సంఘం బలోపేతానికి ఈ వేదిక దోహదం చేస్తుందని, కనుక పట్టణంలో కుల బంధువులు కుటుంబ సమేతంగా ఈ వన భోజనాలకు హాజరు కావాలని కోరారు. వన భోజనంలో వివాహ పరిచయ వేదికతో పాటు సంఘం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడానికి అందరి సమక్షంలో ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కార్యదర్శి వేముల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ కుమార్, సంతోష్, సారయ్య, పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యువజనోత్సవ పోటీలలో ప్రతిభను చాటుకున్న గురుకుల విద్యార్థినులు



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 13 (జనంసాక్షి):** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, వరంగల్ ఈస్ట్ కు చెందిన ఎన్ఎస్ఎస వాలం టీర్లు జిల్లా స్థాయి యువోత్సవంలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వరంగల్‌లోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో జరిగిన ఈ పోటీల్లో కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో విజయాలు సాధించారు. గ్రూప్ నృత్యం విభాగంలోబి.అక్షయ, జి.శ్రుతి, కె.సిరివల్లి, యు.అనూష, అంజలి గంగా, బి.దివ్య, ఓ.రేష్మ, రోహిణి, భవిత మొదటి బహుమతిని అందుకు న్నారు.బృంద గానం విభాగంలో బి.వైష్ణవి, కె.సరిత, కావేరి, బి.స్పందన, అనూష, రజిని, జి.వైష్ణవి మొదటి బహుమతిని గెలుచుకున్నారు.వ్యాసరచన పోటీలో కె.స్రవంతి మొదటి బహుమతిని పొందింది. అలాగే కవితా రచన విభాగంలో కళాశాల విద్యార్థులు మూడవ బహుమతిని సాధించారు. ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ గారు, వైస్ ప్రిన్సిపాల్ గారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గారు మరియు అధ్యాపక బృందం విద్యార్థులను అభినం దించారు. విద్యార్థుల ప్రతిభ, కృషి, నిబద్ధతను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## యంత్రదారులు అటవీ సంరక్షణలో ముందుండాలి

**నెరడిగొండ నవంబర్ 13 (జనంసాక్షి):** అటవీ ప్రాంతంలో యంత్రాలు ట్రాక్టర్ జేసీబీల ద్వారా చదును చేయటం చట్ట వ్యతిరేక చర్యలు కావున – ప్రభుత్వ ప్రయోజనాలు రద్దు చేయబడుతావి అని జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్,అటవీ మండల అధికారి రేవంత్ చంద్ర ఆదేశా ల మేరకు అటవీ ప్రాంతంలో యంత్రాలు వినియోగించి అటవీ ప్రాంతానికి నష్టం కలిగించటం చట్ట వ్యతిరేక చర్య కావున యంత్రాలు జప్తు చేయటంతో పాటు ప్రభుత్వ ద్వారా పొందుతున్న ప్రయోజనాలు నిలిపి వేయబడు తాయని,అందుచేత యంత్రాల యజమానులు సహకరించి అటవీ సంరక్షణ లో ముందుండాలని మండల అటవీశాఖ అధికారి పేర్కొన్నారు.

## మాజీ ఎంపిటిసిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, నవంబర్ 13 (జనంసాక్షి):** లింగాపురం మాజీ ఎంపిటిసి పసునూటి రమేష్ ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురు వారం పరామర్శించారు. మాజీ ఎంపిటిసి రమేష్ తల్లి పసునూటి లక్ష్మి ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండ ల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్, అమీ నాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, నమిండ్ల సురేష్, బానోతు గణేష్, వేములపల్లి కుమార స్వామి, మేరుగు శంకర్ లింగం, పాల్గొన్నారు.

## ఆర్గానిక్ అరటి పండ్లు



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 13 (జనంసాక్షి)** : వరంగల్ నుండి నర్సంపేటకు వెళ్లే ప్రధా న రహదారుల్లో ఆయా ప్రాంత రైతులు ఆర్గానిక్ అరటి పండ్లను అమ్మడం కనిపిం చింది. పూర్తిగా తమ పంట పొలాల్లో సేం ద్రీయ ఎరువులతో పండించిన అరటి గెల లను ప్రధాన రహదారిలో పెట్టి మహిళ రైతులు రూ.50 లకే డజన్ అరటి పండ్లు అమ్ముతున్నట్లు చెబుతున్నారు. అంతేకా కుండా ఎలాంటి కార్బైడ్ వేయకుండా ప్రకృతి సిద్ధంగా పండిన అరటి పండ్లను తాము అమ్ముతు న్నట్లు వివరించారు. ఇవి ఎంతో ఆరోగ్య దాయక మని చెబుతున్నారు. అయితే రహదారి వెంట వెళ్లే వాహనదారులు, బాటసారులు ఇలాంటి గెలలతో ఉన్నటువంటి అరటి పండ్లను కొనడానికి ఉత్సాహం చూపుతుం డడంతోపాటు మరీ అక్కడికి వచ్చి కొనుక్కొని వెళ్లడం కనిపిస్తుంది.

# సింగరేణిలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు



**భూపాలపల్లి, నవంబర్ 13 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి లో బొగ్గు నాణ్యతా వారోత్సవాల సందర్భంగా జీఎం ఆఫీస్ కార్యాలయం నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరి యా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు నాణ్యతకు సంబంధించిన జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ 135 సంవత్సరాలుగా దేశ విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేస్తూ అగ్రగామిగా ఉందని, ప్రస్తుత పోటీ మార్కెట్లో విద్యుత్ సంస్థల పురోగతి సింగరేణి సరఫరా చేసే బొగ్గు నాణ్యతపై ఆధారపడి ఉందని తెలిపారు. వినియోగదారుడే మనుగడపైనే మన మనుగడ ఆధారపడి ఉంది అనే సూత్రంతో ప్రతి సింగరేణీయుడు నాణ్యత పెంపుదలలో కృషి చేయాలి అని సూచించారు. ఇతర ప్రైవేట్ కంపెనీలు తక్కువ ధరలకు బొగ్గు విక్రయిస్తున్న నేపథ్యంలో, సింగరేణి తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని, నాణ్యమైన బొగ్గు సరఫరా ద్వారా వినియోగదారుల విశ్వాసం పెరగడంతో పాటు తక్కువ ధరకే విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని అన్నారు. కోయగూడెం ఓసి-2, పీకే ఓసి-4 ప్రాజెక్టులలో ఆధునిక సర్ఫేస్ మైనర్లతో బొగ్గు నాణ్యతను పెంచుతున్నామని తెలిపారు . నాణ్యతే మన లక్ష్యం – మన బాధ్యత అనే నినాదంతో ప్రతి ఉద్యోగి కట్టుబడి పనిచేయాలని జీఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం ఎస్. కవీంద్ర , క్వాలిటీ ఇన్‌చార్జ్ బి.కృష్ణ ప్రసాద్ , ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.శ్యామ్ సుందర్ , మేనేజర్ బి.రామకంఠ్ తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు

### బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్



**భూపాలపల్లి, నవంబర్ 13 (జనంసాక్షి):** రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీల ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్యా, ఉద్యోగ , రాజకీయ రంగాల్లో కల్పించాలని ఒకరోజు దీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ.. దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ వెనుకబడినారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. బీసీలకు రిజర్వేషన్ సాధించాలంటే అన్ని రాజకీయ పార్టీలు, బీసీ ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా పోరాడవలసిన ఆవశ్యకత ఏర్పడిందని రానున్న రోజుల్లో బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తూ రిజర్వేషన్లు సాధించేంతవరకు ముక్కు వోని దీక్షతో అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీల కోసం ఎవరు మద్దతిచ్చిన వారి మద్దతు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం మా వాటా మాకు కావాలి – మా అధికారం మాకు కావాలి అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ తో పాటు బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ కో కన్వీనర్లు బర్ల గట్టయ్య పటేల్,గుమ్మడి ప్రదీప్ పటేల్, అమృత అశోక్ కురుమ, ఆర్గనేటర్ శేఖర్ నాని, బీసీ జేఏసీ మహిళా చైర్మన్ మేకల రజిత, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవి కుమార్, బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, జేఏసీ మహిళ నాయకులు పుట్టపాక పుష్ప, ఒరుగంటి లక్ష్మి, చింతల లత, బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులు బీమానాథుని సత్యనారాయణ, కురుమ సంఘం జిల్లా కన్వీనర్ కోరే సుధాకర్, గౌడ సంఘం జిల్లా నాయకులు తాటి అశోక్ గౌడ్, ముంజల రవీందర్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు నారగోని ఎల్లస్వామి, ఎంజల రమేష్, బాలాగోని రమేష్, కంచు రాజేందర్, మాధవాచారి, బీసీ దీక్షకు మద్దతుగా బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్, బీసీ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు కౌటం రవి పటేల్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి ముద్దమల్ల భార్గవ్ ,బీజేపీ రాష్ట్ర నాయకులు దొంగల రాజేందర్,బీజేపీ పట్టణ అధ్యక్షులు గీసా సంపత్ తెలిపారు. జేఏసీ యూత్ నాయకులు పూర్ణ యాదవ్, రేగళ్ల వంశీ, కాల్లోజు దిలీప్, గుజ్జెటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి

**నెరడిగొండ నవంబర్ 13 (జనంసాక్షి):** ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టి పొదుపు చేస్తే మానవ మనుగడకు ఉపయోగపడుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.గురువారం రోజున.నేరడిగొండ స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల,ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర గురుకులలో నిర్వహించిన మన బడి మన జలం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ఇంకుడు గుంతల నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలతో ప్రతి పల్లెల్లో ప్రతి ఇంటికో ఇంకుడు గుంతలు నిర్మించుకోని వర్షపు నీటిని ఒడిసి పట్టడం వల్ల ప్రకృతిని కాపాడవచ్చు,మానవ మనుగడకు భవిష్యత్తులో మరింత మంచి ప్రయోజనాలు ఉంటాయన్నారు.కేసీఆర్ నాయకత్వంలో చాలాచోట్ల చెక్ డ్యాంలు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణాలు మొదలు పెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అదనపు కలెక్టర్ రాజేశ్వర్ డిఆర్డీఓ రాథోడ్ రవీందర్ సంబం ధిత అధికారులు ఎంపీడీఓ శేఖర్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్‌ను సన్మానించిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు

**చెన్నారావుపేట, నవంబర్ 13 (జనంసాక్షి):** చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీని చెన్నారావుపేట మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వయవృద్ధుల సం క్షేమ సంఘం వారోత్సవాలలో భాగంగా గురువారం తహసిల్దార్ కార్యా లయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వయోవృద్ధులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, వరంగంటి మల్లయ్య , కుమార స్వామి, గాండ్ల కృష్ణమూర్తి, కంది నారాయణ రెడ్డి, కాసుల నరసింహా చారి, కుర బాబు,తోట ఆనందం, ముత్యం సాంబయ్య, గట్ల కృష్ణయ్య, పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**నడికూడ, నవంబర్ 13 (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం రోజున నియోజకవర్గంలోని నడికూడ మండలంలోని చర్లపల్లి, పులిగిల్ల ,రాయపర్తి, నర్సక్కపల్లి,చౌటుపర్తి, నడికూడ ,ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలలో 1కోటి43 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతక ముందు వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి నర్సింగాపూర్ గ్రామం వరకు ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబో



తున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు .కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అలాగే వెంకటేశ్వర్ల పల్లి, నార్లాపూర్, రాయపర్తి, చర్లపల్లి, నడికూడ గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

### మండల మాల మహానాడు అధ్యక్షులు బొబ్బిలి రాజు



**మహాముత్తారం నవంబర్ 13 (జనంసాక్షి):** చలో ఢిల్లీ కార్యక్రమానికి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. గురువారంమండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు బొబ్బిలి రాజు ఆధ్వర్యంలో ఈనెల నవంబర్ 26 న డిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ యొక్క చలో డిల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మాల మహానాడు మంథని నియోజక వర్గ ఇన్చార్జ్ కందుగుల రాజన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 26 న రాజ్యాంగం అమలైన రోజును పురస్కరించుకొని జాతీయ మాల మాల మహా ఎడు జాతీయ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గౌరవ ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ సభ హక్కుల గురించి సభ యొక్క ఉద్దేశమును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలని అవసరం ఎంతైనా ఉందని అన్నారు.అదేవిధంగా వర్గీకరణ సవరించాలని జీవో 99 ద్వారా చేసిన రోస్టర్ పాయింట్ సవరించి 20వ రోస్టర్ లో మాలలకు మాలోపు కులాలకు రెండు పాయింట్లు కేటాయించాలని దీనికి అన్ని పార్టీలు సహకరించాలని అదేవిధంగా ఏ రాజకీయ పార్టీ అయినా మాలల కు అన్యాయం చేసిన మాలను చిన్న ఆ పార్టీలకు అందరం కలిసి పార్టీలకతీతంగా బుద్ధి చెప్పడం జరుగుతుందని అన్నారు. జాతీయ మాలమాహానాడు మంథని నియోజకవర్గ కమిటీ తరఫున హెచ్చరించడం జరుగుతుందని తెలిపారు.ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మాల అంబేద్కర్ అభిమానులు రాజ్యాంగ అభిమానులు రాజ్యాంగం ద్వారా లబ్ధి పొందే ప్రతి కార్యకర్త పార్టీలకతీతంగా ఈ యొక్క చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు చకినాలభూపాలపల్ల జిల్లా నాయకులు పక్కల రాజబాపు,బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్, జంజర్ల తిరుపతి, పంతకాని లస్మయ్య, బొల్లెడ్ల వెంకటి, పాల్గొన్నారు.

## సీనియర్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి, పీఆర్సి వెంటనే ప్రకటించాలి

### టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ




**తొర్రూరు , నవంబర్ 13 (జనంసాక్షి)** : గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటిఎఫ్) తొర్రూరు మండలం సబ్ కమిటీ సమావేశము మండల అధ్యక్షులు ఎండిరఫీగారి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశములో ముఖ్యఅతిథి టీఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల్గొని మురళీకృష్ణ మాట్లాడుతూ 2010 కన్నా ముందు సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, పీఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్స్ రిలీజ్ చేయాలని, క్లాస్ కి ఒక టీచర్ని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని,సీపిఎస్ విధానం రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని కోరారు. టీఎస్ యూటిఎఫ్ జిల్లా కోశాధికారి నాగమల్లయ్య మాట్లాడుతూ , అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇచ్చి ఉచిత వైద్యం అందించాలని, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నెల మొదటి రోజున జీతాలు చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం వర్తింపజేస్తూ బేసిక్ పే ఇవ్వాలని తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఎఫ్ మండల ప్రధానకార్యదర్శి ఓరుగంటి చైతన్య, మండల బాధ్యులు శంకర్,యాకేందర్, మహేందర్,వనజ,మహేష్,యమునా,విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీస్ సూపరిండెంట్ అనిల్ కుమార్‌కు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు సమ్మె నోటీస్

- ప్రతి నెల 1 వ తేదీన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ వేతనాలు చెల్లించాలని రామ రాజేష్ ఖన్నా డిమాండ్



**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 13(జనంసాక్షి):** ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ రెండు నెలల పెండింగ్ వేతనాలు అనగా సెప్టెంబర్ మరియు అక్టోబర్ జీతాలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ , జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేస్తూ డి ఎం అండ్ హెచ్ కార్యాలయంలో ఆఫీస్ సూపరిండెంట్ అనిల్ కుమార్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , గత సెప్టెంబర్, అక్టోబర్-2025 (2 నెలల) జీతాలు అందకపోవటంతో ఉద్యోగులు పరిస్థితి దయానీయంగా మారిందని ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా మారిందని ప్రభుత్వ వెంటనే వేతనాలు విడుదల చేయాలని, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెలా 1 న వేతనాలు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ ప్రభుత్వం అందజేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 180 రోజులు మంజూరు చేయాలని,

నూతన జీవోలో ప్రకారం 1195, 1187 ఉద్యోగులకు పెరిగిన వేతనాన్ని వచ్చే నెల నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు , లేదంటే ఈ నెల 17న హైదరాబాద్లోని కోటి కమిషనర్ కార్యాలయం ఎదుట మహాధర్నా చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సిం గ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, వరంగల్ జిల్లా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎం.శ్రీనివాస్ బాబు పాల్గొన్నారు.


## మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ తల్లుల సేవలో బొడ్డు ప్రవీణ్



**ములుగు ప్రతినిధి - తాడ్వాయి, నవంబర్ 13(జనంసాక్షి):** తాడ్వాయి మండలం మేడారంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రెండవ సారి సీఎం కావా లని వంద గుళ్లను దర్శించే కార్యక్రమాన్ని చేపట్టిన జనగాం జిల్లా బచ్చన్న పేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు ప్రవీణ్ జగనన్న వీరాభిమాని 79 గుళ్ళని దర్శించుకొని 80 దర్శనానికి మేడారంలో జంపన్న వాగులో స్థానాల ఆచరించి సమ్మక్క సారలమ్మలని దర్శించుకున్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన బాగుందని మళ్లీ రెండోసారి సీఎం కావాలని అందులో భాగంగా తల్లులను దర్శించుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గతంలో సైకిల్ యాత్ర పాదయాత్ర కూడా జగన్ కోసం చేయడం జరిగిందని తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన

### మాజీ ఎంపిపి మాలహల్ రావు



**మల్హర్,నవంబర్13(జనంసాక్షి):** మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన సిని యర్ రిపోర్టర్ పాలి శెట్టి నరేష్ కుమార్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి మాలహల్ రావు.గురువారం రోజు జరిగిన వివాహ మహోత్సవానికి నాగులమ్మ ప్రెస్ క్లబ్ తరుపున నూతన దంపతులను ఆశీ ర్వాదించారు. వివాహానికి మండలంలో రిపోర్టర్లు హాజరై వారి ఆశీస్సులు అందజేశారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి విశేష విరాళం




**ఆత్మకూరు, నవంబర్ 13 (జనంసాక్షి) :** ప్రాంతీయ భక్తి కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం ప్రముఖ వ్యాపారి మూల మధు గౌడ్ (రుద్ర ఓవర్సీస్) 1,50, 116/- రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ విరాళం దేవాలయ నిర్మాణంలో అవసరమైన పనులకు మద్దతుగా ఉపయోగపడుతుంది. ఆత్మకూర్ గౌడ సంఘం కమిటీ వారు మధు గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం పేర్కొన్నట్లే, వారి ఉదార సహకారం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా ఉంటుంది. భక్తులు, స్థానికులు ఈ మంచి పనిని చూసి ఆనందం వ్యక్తం చేశారు. సంఘం ఆశిస్తు న్నది, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ విధమైన సేవా కార్యక్రమాలలో భాగం కావాలన్నది. దేవాలయ నిర్మాణం కొనసాగుతూ, భక్తులకు ఆధ్యాత్మిక పండు గలు, కార్యక్రమాలు సౌకర్యవంతంగా జరిగేలా చేయడం సంఘం లక్ష్యంగా పెట్టుకుంది అని పొగాకుల రమేష్ గౌడ్ అన్నారు.

## ఇంగ్లీషు వ్యాకరణ అంశంపై విద్యార్థులకు అవగాహన

### ... హాజరైన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.రమేష్



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 13 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివుని పెల్లి లోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ వ్యాకరణ అంశం పైఅసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి రమేష్ విద్యా ర్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు. విస్తరణ ఉపన్యాస కార్యక్రమం డిగ్రీకళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి అధ్యక్షత గురువారం నిర్వహించ డంజరిగింది.ఈ కార్యక్ర మానికి పింగిలి ప్రభుత్వ డిగ్రీ మహిళకళాశాల హనుమకొండ అసోసియేట్ ప్రొఫె సర్ డాక్టర్ టి రమేష్ హాజరై విస్తరణ ఉపన్యాసకార్యక్రమం లో పాల్గొని విద్యార్థు లకు విలువైన సూచనలు అందిం చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సి పాల్ డాక్టర్ బి చంద్రమౌళి, ఇంగ్లీష్ అధ్యాపకురాలు పుల్లూరి సుమలత, కళాశాల అధ్యాపకులు మారపాక నాగరాజు, వై గణేష్, జి సుమలత, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

### జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్



**నెల్లికుదురు , నవంబర్ 13 (జనంసాక్షి) :** రానున్న పరీక్షలకు విద్యార్థులు ఒత్తిడి కి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో సన్నద్ధం కావాలని జిల్లా విద్యా ధికారి సిహెచ్ మదార్ గౌడ్ అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాబోయే వార్షిక పరీక్షల నేపథ్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్ హాజరై మాట్లాడుతూ, పరీక్షలంటే భయపడకుండా వాటిని ఒక సవాలుగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి, మంచి మార్కులు సాధించా లని ఆయన అన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా, ప్రతిరోజూ సమయాన్ని చక్కగా విభజించుకుని చదువుకోవాలని సలహా ఇచ్చారు. చదివిన అంశాలను తరచుగా పునశ్చరణ చేసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడు తుందని, పరీక్షల్లో ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. పరీక్షల సన్నద్ధతలో పౌష్టికాహారం, తగినంత నిద్ర మరియు శారీరక వ్యాయామం చాలా ముఖ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై దృష్టి పెట్టగలరని తెలిపారు. సందేహాలుంటే వెంటనే అధ్యాపకులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, సానుకూల దృక్పథ ంతో పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి, అధ్యాపక బృందం శ్రీనివాస్, కవిరాజ్, రఘురాం, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, సుధాకర్, బాబు, మహేందర్, యాకన్న, సతీష్, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### డాక్టర్ మౌనిక



**చిట్యాల, నవంబర్ 13(జనంసాక్షి):** వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని ఒడితల విద్యాధికాలని డాక్టర్ మౌనిక అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని వెలుగు పాఠశాల కళాశాలలో ఒడితల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక నేతృత్వంలో విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు . అనంతరం ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ సీజన ల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థునులు అప్రమత్తంగా ఉండాలని మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.విటమిన్స్ లోపాలు లేకుండా అన్ని రకాల పదార్థాలను భుజించాలని ,విద్యార్థినిలు వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి,ఏఎన్ఎంలు సుమలత, కమల తదితరులు పాల్గొన్నారు.

## మామునూర్ ఎయిర్ పోర్టు స్థల విస్తరణ పనులు పరిశీలన

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ఎయిర్పోర్ట్ పనుల్లో జాప్యం జరగకూడదు
- చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 13 (జనంసాక్షి):** ఓరుగల్లు ప్రజల విమానా శ్రయం కల త్వరలోనే నెరవేరబోతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మామునూర్ ఎయిర్ పోర్టు స్థల విస్తరణ పనులు పరిశీలించారు. నక్కల పల్లి చెరువు, గాడిపల్లి చెరువులతో పాటు ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే రోడ్లను ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వయంగా సందర్శించి పరిశీలించారు. మామునూరు ఎయిర్పోర్ట్ పనుల్లో ఎక్కడ జాప్యం లేకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచిం చారు. అనంతరం అధికారులు మ్యాప్ ద్వారా స్థల విస్తరణ పనులను ఎంపీ కి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లా డుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో విమానాశ్రయం పను లు వేగంగా జరుగుతున్నాయన్నారు. మామునూరులో భవిష్యత్ అవస రాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్కు ప్రణాళిక రూపక ల్పన చేయడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల సేవలతో పాటు కార్గో సేవలను సైతం అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగ ల్ను రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పక్కనే ఉన్నందున ఎయిర్ పోర్ట్ సర్వీసులు ప్రారంభమైతే వరంగల్ ప్రగతి లో దూసుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



**పరకాల, నవంబర్ 13 (జనంసాక్షి):** బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బుధవారం రోజున పరకాల పట్టణం లోని బస్టాండ్ కూడలి వద్ద బీసీ జాయింట్ యాక్ష న్ కమిటీ (బిసి.జేఏసీ) పరకాల ఆధ్వర్యంలో "బీసీల ధర్మ పోరాట దీక్ష" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆల్ ఇండియా వాల్మీకి యూత్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోదా రామకృష్ణ ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేసి బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి హామీ, రాజకీయాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూ శాసనసభలో తీర్మానం చేశారని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలయాపన చేస్తూ బీసీలకు న్యాయమైన వాటా దక్కకుం డా చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ బద్ధంగా పార్లమెంటులో ఈ శీతాకాల సమావేశాల్లోనే బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న బీసీ బిడ్డలకు అందరికి విద్య, ఉద్యోగ, రాజకీయాలలో 42 శాతం ఇచ్చేటట్లు పార్లమెంట్ లో శీతాకాల సమావేశాల్లోనే బిల్లు పెట్టి, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఆముదాలపెల్లి మల్లేష్ గౌడ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పద్మశాలి సంఘం నాయకులు పోరండ్ల సంతోష్, సమన్వయ కమిటీ సభ్యులు ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, సీతా రాంపూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు నల్లెల్ల అనిల్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోడెల శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు బండి సదానందం గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు మార్కర్ రఘుపతి గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు మాదాసి రామ్మూర్తి, వడ్ల సంఘం నాయకులు బాలాజీ స్వామి, కామరెడ్డి పల్లె బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోడెల సతీష్, ముదిరాజ్ సంఘం నాయకులు దామ అనిల్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొమ్మాటి సతీష్, రాయపర్తి శ్రీధర్, బిసి జాయింట్ రియాక్షన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరి పైన కేసు

### సిఐ నెక్కొండ ఎస్ శ్రీనివాస్

**నెక్కొండ, నవంబర్ 13 (జనంసాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని గురువారం రోజున వరంగల్ టాస్క్ ఫోర్స్, నెక్కొండ పోలీస్ కలిసి సమాచారం మేరకు నెక్కొండ బస్టాండ్లో గంజాయి సరఫరా చేస్తున్నారని, సమాచారం మేరకు అనుమానాస్ప దంగా ఇద్దరు వ్యక్తులు, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని అదుపులోకి తీసుకొని వారిని విచారించగా వారి పేర్లు

1) కంపల్లి రామకృష్ణ, తండ్రి పేరు వెంకటేశ్వర్లు , 47 ,కులం మున్నూరు కాపు, పని సెంట్రింగ్ ,పాల్వంచ మండలం ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

2) రావూరి వెంకటేష్ , తండ్రి పేరు నాగేశ్వరరావు, వయసు 32, కులం వీరముష్టి ,పని కూలి, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం

వీరిద్దరూ కలిసి వేరే ప్రాంతాల నుండి గంజాయిని తక్కువ ధరకు తెచ్చి ఎక్కువ లాభాలు కమ్మి డబ్బులు సంపాదించాలని దేశంతో పాల్వంచ నుంచి వరంగల్ లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్టు ఒప్పుకున్నారు. వారిని తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి 4.5kg గంజాయి, సుమారు 2,25,000/- రూ,,ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఇద్దరు వ్యక్తులు , ఒక సెల్ ఫోన్ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు, నెక్కొండ సిఐ ఎస్ శ్రీనివాస్, తెలియపరచినారు.



## జిల్లాస్థాయి "వేస్ట్ టు వెల్ట్" పోటీల్లో ప్రతిభ చాటిన జూకల్ విద్యార్థులు



**చిట్యాల, నవంబర్ 13(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా స్థాయి లో నిర్వహించిన వేస్టుటు వెల్త్ పోటీల్లో జూకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలో విద్యార్థునులు సూర నవ్య, మూరల దీపిక, చిదిరాల వర్షిత ఉత్తమ ప్రతిభ కనబరచి, ప్రథమ స్థానాన్ని సాధించి రూ3000 నగదు గెలుపొందారు. ఈ సందర్భంగా విజయానికి మార్గ దర్శకత్వం వహించిన గైడ్ టీచర్ మారం స్వరూప, రాధిక రాణి, మమత, ఉమాదేవి, రంజిత్ కుమార్ ,రఫీ ,రవీందర్ ,శ్రీనివాస్, యోగానంద చారి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ అభినందించారు.

## జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాద ప్రదేశాలను పరిశీలన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**నెరడిగొండ నవంబర్13(జనంసాక్షి):**జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని,నేషనల్ హైవే అథారిటీ పోలీస్ రెవెన్యూ ఆర్టీఓ పంచాయతీరాజ్ అధికారులతో ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికను రూపొందించే అవలంబందించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు.వారం రోజుల పాటుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ పై గురువారం రోజున ఇచ్చోడ సర్కిల్ పరిధిలోని జాతీయ రహదారి ఆదిలాబాద్ జిల్లాలో కలిగిన 3 మండలాలలో జిల్లా ఎస్పీ, ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ తో కలిసి రెండు సంవత్సరాలుగా జరిగిన ప్రమాదాల ప్రదేశాలను సందర్శించి ప్రమాదాలు జరిగిన కారణాలు వాటికి నివారించేందుకు చేయవలసిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్,నేషనల్ హైవే అథారిటీ,కాంట్రాక్టర్స్ తో పాటుగా పోలీసు అధికారులతో ప్రమాదాల స్థలాలను పరిశీలించి సిబ్బందికి, అధికారులకు ప్రమాదాల నివారణకు చేయవలసిన సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా గుడిహత్నూర్, ఇచ్చోడ, నేరేడుగోండా మండలాలలోని దేవాపూర్ ఎక్స్ రోడ్, వాగాపూర్ ఎక్స్ రోడ్,గుడిహత్నూర్ బస్టాండ్,గాంధీనగర్,కుప్టి, బంధం ఎక్స్ రోడ్,ఆరేపల్లి, రోల్ మామడా బోరేగాం, కొల్లారి ఎక్స్ రోడ్, సీత గొంది గ్రామము,మేకల గండి ప్రదేశాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగిన కారణంగా ప్రదేశాలను సదర్శించడం జరిగింది. అదేవిధంగా గత సంవత్సరాలుగా జరిగిన ప్రమాదాల విశ్లేషణ చేసి ఇకముందు ప్రమాదాలు జరగకుండా చర్యల చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా నేషనల్ హైవేకు వేగ నియంత్రణ చేసేందుకు రంబుల్ స్ట్రిప్స్,అప్రోచ్ రోడ్ల నందు స్పీడ్ బ్రేకర్లను చేయాలని,నిర్మాణ ప్రదేశాలలో తగు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని మరమ్మత్తులు జరుగుతున్న రోడ్ల నందు కచ్చితంగా మనుషులను ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షించాలని,రాత్రి సమయాలలో కనిపించే విధంగా రేడియంతో స్టిక్కర్లను ఏర్పాటు చేసే ప్రమాదాలు జరగకుండా నివారించాలని సూచించారు. ముఖ్యంగా ఎక్కువ వేగంగా వెళ్లే దారులలో వేగ నియంత్రణకు ,ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, హైవేపై స్పీడ్ లేజర్ గన్ లను ఏర్పాటు చేసి వేగ నియంత్రణ చేయాలని తెలిపారు.రాత్రి సమయాలలో గ్రామాలను పట్టణాల నందు ప్రవేశిస్తున్న జాతీయ రహదారులలో లైట్ల ఏర్పాటు ఉండాలని తెలిపారు.ప్రమాదాలను నివారించే ప్రాణ నష్టాన్ని తగ్గించడమే జిల్లా పోలీసుల ప్రధాన ధ్యేయంగా,ప్రజల రక్షణకై పోలీసు వ్యవస్థ అహర్నిశలు కష్టపడుతుందని తెలిపారు. ఎలాంటి రోడ్డు ఇంజనీరింగ్ సమస్యలు ఉన్న ప్రమాదాలకు తీసుకుంటూ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్సైలు ఎల్ శ్రీకాంత్, వి పురుషోత్తం, ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు చేయాలి



**బెల్లంపల్లి, నవంబర్ 13, (జనంసాక్షి)**ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని, ప్రభుత్వ పథకాలలో అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం బిఆర్ఎస్ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లి మండలం కన్నాల శివార్లోని ప్రభుత్వ భూములను కొంతమంది కబ్జాదారులు అధికార పార్టీ నాయకుల, అధికారుల దండలతో యధేచ్ఛగా భూములను కబ్జా చేస్తూ నకిలి పత్రాలు సృష్టిస్తూ కోట్ల రూపాయల విలువ చేసే భూములను అప్పనంగా కబ్జా చేసి క్రయ విక్రయాలు కొనసాగిస్తున్నారన్నారు. భూములు కబ్జా జరుగుతు విషయం పత్రికల్లో వస్తున్నప్పటికి, పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ అధికారులు వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేయడం కాని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల కబ్జాదారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో కూడ పారదర్శకంగా విచారణ చేయకుండా అర్హులకు కాకుండా అనర్హులకు ఇండ్లను కేటాయించారన్నారు. దీనివల్ల నిజమైన అర్హులు లబ్ధి చెందలేక పోయారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో కూడ కొంతమంది ప్రజలను మభ్యపెట్టి వారికి ఇప్పిస్తామంటూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే స్పందించి ప్రభుత్వ భూములను గుర్తించి ఫెన్సింగ్ నిర్మించాలని, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టి ఆరెస్ట్ చేసి పీడీ యాక్టు పెట్టాలని, ఇందిరమ్మ, డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో ఎటువంటి రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అధికారులు నిజమైన అర్హులను గుర్తించి పారదర్శలు లక్కీ డ్రా ద్వారా ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నూనెటి సత్యనారాయణ, బత్తుల సుదర్శన్, పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ గారు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ధర్మేందర్, రాజేష్, గోపి, ఖలీం, ఖలీల్, రాములు, అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు



**గూడూరు,నవంబర్13(జనంసాక్షి):** గూడూరు మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం ఇటీవల మృతి చెందిన అందెశ్రీ కి ఘన నివాళులు అర్పించినారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి అమృత, రామయ్య మాట్లాడుతూ కాళోజి తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమ%శీ% యొక్క ప్రతిధ్వనిగా, రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం ,కవిత్వం రాసిన ప్రజాకవి ,హక్కులడిగిన ప్రజల మనిషి,ఉద్యమం నడిపిన ప్రజావాది అన్నారు. అందెశ్రీ తెలంగాణ రచయిత,తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీతం రచించాడని,అందే శ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, అందుకుగాను 2025 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా కోటి రూపాయల పురస్కారం అందుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న, ఉపాధ్యాయులు వి.ప్రసాద్ ,ఆల్ ఇండియా ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అయిలబోయిన వీరయ్య,ఎ.రమాదేవి,సిహెచ్ ఉమారాణి ,ఎం.శ్రీను, ఏ.విజయ,పి.అమృత, సిహెచ్.స్వప్న,బి .ఝాన్సీరాణి,బి. జానయ్య, జి.భారతి,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది



**గూడూరు,నవంబర్13(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ అన్నారు.గురువారం గూడూరు మండలంలోని అయోధ్య పురం,మచ్చర్ల,బొద్దుగొండ గ్రామంలో ఐకేపి,పిఏసి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు పండించిన పంటపై తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, "రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వంచే ప్రతి రైతు కుటుంబానికి మద్దతు లభిస్తోందని పేర్కొన్నారు. గ్రామ రైతులు మరియు నాయకులు ఎమ్మెల్యేకు నాగలి బహుకరించి,రైతు పక్షపాతి ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేరు గడిస్తున్నదని కొనియాడారు..ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,ఐకేపి,పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు న్యాయమైన మద్దతు ధర (ఎం ఎస్ పి) అందుతుందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను విక్రయించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని,రైతులు ధైర్యంగా ముందుకు సాగాలని,రైతు కష్టానికి విలువ ఇవ్వడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం, అని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయ రంగానికి బంగారు యుగం మొదలైందని,రైతుల శ్రమ ఫలించే రాష్ట్రాన్ని మనం నిర్మించుకుందాం, అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, మండల అధ్యక్షులు చిట్టె వెంకన్న, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు, ల యూత్ల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, ఎండీ రసూల్,రాసమల్ల యాకయ్య,మాజీ ప్రజా ప్రతినిధులు,డైరెక్టర్లు,ఎమ్మార్వో నాగభవాని,రైతులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రూపాయలు మూడు లక్షల గాంజాయి పట్టివేత

### ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

### గంజాయి విక్రయిస్తే 20 సంవత్సరాల జైలు

### సిఐ సిహెచ్.అజయ్ కుమార్



**ఖానాపూర్ నవంబర్ 13 (జనం సాక్షి)**మూడు లక్షల విలువ చేసే గంజాయిని పట్టుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సి ఐ సిహెచ్.అజయ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక సి ఐ కార్యాలయంలో నిందితులను విలేకరుల ముందు హాజరు పరిచిన సందర్భంగా ఆయన ఘటన వివరాలను వెల్లడించారు. ఇచ్చోడ మండలం బాబ్జిపేట గ్రామానికి చెందిన కోట్నాక రాము వద్ద నియోజకవర్గ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన బుట్టి మనోహర్, సుభాష్ నగర్ కాలనీ చెందిన బోదాసు రాము లు గంజాయి కొనుగోలు చేసి పట్టణంలో విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తమ సిబ్బందితో వెళ్లి పట్టుకున్నట్లు తెలిపారు. గాంధీనగర్ పరిసరాలలోని సదర్మట్ కాలువ వద్ద గంజాయి రహస్యంగా దాచి అక్కడి నుండి చిన్నచిన్న పొట్లాలలో సరఫరా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. నిందితుల ఫోన్ డాటా ఆధారంగా కొనుగోలుదారుల తోపాటు ఈ గంజాయి దందా గుట్టు విప్పుతామని స్పష్టం చేశారు. గంజాయి కొనుగోలు చేసినా, విక్రయించినా, వినియోగించినా శాఖా పరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సిఐ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. గంజాయి విక్రయించిన వ్యక్తులకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష చట్టం పరిధిలో వర్తిస్తుందని అన్నారు. యువత సన్మార్గంలో నడిచే విధంగా చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గంజాయి విక్రయాలు ఎక్కడ జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని ఈ సందర్భంగా సి ఐ స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై జ్యోతి మణి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- భూపాలపల్లిలో సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను సీసీఐ కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి మంజూరునగర్ లోని యం ఎస్ ఆర్ కాటన్ ఇండస్ట్రీస్ లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరను పొందాలని అన్నారు. 8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఉండడం వలన రైతులు నష్టపోతున్నారని 20 శాతం తేమ ఉండే విధంగా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఎకరాకి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి, 12 క్వింటాలు కొనుగోలు చేసేలా రైతులకు సహకరించాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుని పత్తిని తీసుకురావాలని సూచించారు. అంతకుముందు వివిధ పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధర పోస్టర్ ను ఎమ్మెల్యేలు, అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు ఉన్నారు.



## రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షతన గురువారం ఐడీఓసిలో రైస్ మిల్లర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగేందుకు మిల్లర్లు తక్షణమే బ్యాంకు హామీలు సమర్పించాలని సూచించారు. ధాన్యం రవాణా, ఎండ బెట్టడం, తూకం ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకం రాకుండా మిల్ పాయింట్ల వద్ద తగిన కార్మికులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లర్లు సమయానికి అన్‌లోడింగ్ చేసి కొనుగోలు కార్యకలాపాలు వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సమావేశంలో సివిల్ సప్లైస్ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నరసింహారెడ్డిని సన్మానించిన బిజెపి నాయకులు



**నిర్మల్ రూరల్, నవంబర్13 (జనంసాక్షి):** ప్రపంచ ట్రయాథ్లాన్ పోటీలో ఐరన్ మ్యాన్ అవార్డును స్వీకరించిన జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ న్యూరో నిపుణులు డాక్టర్.బి.ఎల్ నరసింహారెడ్డిని గురువారం నిర్మల్ జిల్లా బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అయ్యన్న గారి భూమయ్య,రావుల రామ్ నాథ్,అంజు కుమార్ రెడ్డి,సాదం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు సిఓఈ విద్యార్థి

**బెల్లంపల్లి, నవంబర్ 13, (జనంసాక్షి):** రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్సీ నుంచి ఎం కార్తీక్ పదవ తరగతి విద్యార్థి ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు కార్తీక్ ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ అకిడి విజయ్ సాగర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా హెచ్జిఎఫ్ సెక్రెటరీ యాకూబ్ మాట్లాడుతూ క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థికి వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చుకుర్తి రాజశేఖర్ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల అధ్యాపక బృందం పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు.

## మున్సిపాలిటీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీని గురువారం ట్రైనీ ఐఏఎస్ లు సందర్శించారు. స్టడీ టూర్ లో భాగంగా 12 మంది ట్రైనీ ఐఏఎస్‌లకు పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సిటిజన్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ గురించి వివరించడం జరిగినది ఇందులో వారికి గల సందేహాలను మున్సిపల్ అధికారులను అడిగి నివృత్తి చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ఎల్ విజయలక్ష్మి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి రజనీకర్, మున్సిపల్ టెక్నికల్ ఆఫీసర్ బి మానస, మున్సిపల్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వై అశోక్ కుమార్, మున్సిపల్ ఇన్చార్జి మేనేజర్ సుభాష్, మున్సిపల్ టిపిబిఓ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ సిస్టం మేనేజర్ జి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుమ

**ఏటూరునాగారం,నవంబర్ 13(జనంసాక్షి):** మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాస గాని సుమ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలోమండల కేంద్రంలో ని డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షుడు రవి తేజ అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగాని సుమ హాజరైమాట్లాడుతూ, మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. మహిళలు విద్యార్థినీల పైన అత్యాచారాలు పెరిగిపోయాయని అదేవిధంగా ప్రతి నిమిషానికి మహిళల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సేఫ్టీ నాప్కిన్స్ అందించాలని ప్రభుత్వన్నీ కోరారు. ఈ రాష్ట్ర విద్యార్థినీలకు ఎస్ఎఫ్ఐ అండగా ఉంటూనే ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యార్థినీలకు అందజేస్తామన్న స్కూటీల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని లకు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యారంగానికి దేశంలో నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని ఉన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాషాయకరణను చేయడం సరి కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశాన్ని రెండు దేశాలుగా విభజిస్తుందని అన్నారు. ఒకటి షైనింగ్ ఇండియా మరొకటి సఫరింగ్ ఇండియాగా మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో పేద ధనిక అనే భావనను తీసుకురావడం సరికాదని అన్నారు. అనంతరం నూతన కన్వీనింగ్ కమిటీ 10మంది తో ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా మధులత, కో-కన్వీనర్ గా మనస ప్రవంతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలు, నాయకులు మమత, రామలక్ష్మి, మానవిత, దామిని, జ్యోష్న,కావ్య, శభానా తదితరులు పాల్గొన్నారు.



## ధ్రువపత్రాల్లో జారీలో సడలింపు ఇవ్వాలి

బెల్లంపల్లి, నవంబర్ 13, (జనంసాక్షి): ధ్రువపత్రాల జారీలో సడలింపు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తు తేదీని పొడిగించాలని కోరుతూ గురువారం ఎంసిపిఐయూ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో, తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ప్రక్రియ మొదలు పెట్టడం వల్ల కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుకు జత చేయాలనే నిబంధన ఉంది. దీనివల్ల చాలామంది నిరుపేదలు, చదువు లేని వారు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వీరికి గతంలో జారిచేసిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వల్ల వారి కుటుంబ సభ్యులైన కూతురు, కుమారుడికి తహసీల్దార్ జారీ చేసిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లను దరఖాస్తుతో పొందుపరిచినప్పటికీ లాయర్ అఫిడవిట్, గెజిటెడ్ సంతకాలు కావాలంటూ లేకుంటే సర్టిఫికెట్స్ రిజెక్ట్ అవుతాయంటూ చెప్పడం వల్ల చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదే అదునుగా చేసుకొని దళారులు ప్రజల వద్ద నుండి డబ్బులు తీసుకుంటున్నారని, ఇక్కడ నూటికి 90 శాతం మంది ప్రజలు రెక్కాడితేనే డొక్కాడే కూలి, నాలి చేసుకొని బ్రతికే నిరుపేదలని 200 నుండి 500 రూపాయలు లాయర్ అఫిడవిట్ తీసుకుంటున్నారని, డబ్బులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కుటుంబ సభ్యుల పాత కులం సర్టిఫికెట్ ప్రామాణికంగా చేసుకొని కులం సర్టిఫికెట్స్ మంజూరు చేయాలన్నారు. దీనికి తహసీల్దార్ కృష్ణ సానుకూలంగా స్పందించారు. కుటుంబ సభ్యుల పాత కులం సర్టిఫికెట్స్ దరఖాస్తుతో జత పరిస్తే సరిపోతుందని, ఎలాంటి లాయర్ అఫిడవిట్ అవసరం లేదని, అఫిడవిట్ పెట్టాలని ఎవరు ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలోఎంసిపిఐ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 13 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్ ప్రసాద రావు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల రిపోర్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. నాయబ్ తహసీల్దార్ రమేష్, తదితరులు ఉన్నారు.



# విద్యార్థి సంఘాలపై దాడి చేసిన ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం చర్యలు తీసుకోవాలి

**కేయూలో విద్యార్థి సంఘాల నిరసన**

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 13 (జనంసాక్షి)** : కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలపై ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల అసత్యపు ఆరోపణలు ఖండించాలని, విద్యార్థి సంఘ నాయకుల పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు, స్కాలర్స్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వ విద్యాలయంలోని ఎస్డిఎల్సి పూలే విగ్రహం ముందు నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ మరియు ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, కేయూ స్కాలర్స్ నేతలు డి.తిరుపతి,కే.తిరుపతి, మధు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.నాగరాజు, సూర్య కిరణ్, సాయి స్వరో జిల్లా జిల్లా అధ్యక్షుడు, డీఎస్ఏ జిల్లా కన్వీనర్ శివ, పిఎస్ఎఫ్ఐ వినయ్, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మనోహర్ చిరంజీవి



మాట్లాడుతూపి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గుర్రం అజయ్ మర్రి మహేష్ లపై న బుధవారం ఉదయం మహాసభల ప్రచార నిమిత్తం స్మైలీ డి.జీ స్కూలుకు వెళ్ళిన విద్యార్థి నాయకులపై పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ వర్మ అసభ్యకర పదజాలంతో దుర్భాషలాడుతూ విద్యార్థి నాయకులపై భౌతిక దాడికి దిగాడు విద్యార్థుల హక్కుల కోసం 50 సంవత్సరాల నుండి పోరాడుతున్న విద్యార్థి సంఘంపై జిల్లా వ్యాప్తంగా బందుకు పిలుపు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రాల్లో ప్రైవేటు విద్యాసంస్థలు కనీసం నియమ, నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తల్లిదండ్రుల వద్ద నుండి లక్షల రూపాయలను ఫీజులను వసూలు చేస్తున్న ప్రభుత్వ విద్యాధికారులు ఎంఈఓ, డీఈవో, ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండా వారు ఇచ్చే కాసులకు అలవాటు పడి ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారు. తక్షణమే జిల్లాలో ఉన్న పర్మిషన్ లేని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ యాజమాన్యపై క్రిమినల్ కేసు నమోదు చేసి, విద్యార్థి సంఘం నాయకులపై అక్రమంగా పెట్టిన తప్పుడు కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, కోశాధికారి రాణా ప్రతాప్, వంశి,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# దరఖాస్తుల పరిష్కారంలో ప్రగతి సాధించాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాల పల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంలో ప్రగతి రాకుంటే చార్జెస్ ఫ్రేమ్ చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను హెచ్చరించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంపై అన్ని మండలాల తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం వరకు రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. లక్ష్యాన్ని పూర్తి చేయని తహసిల్దారులకు చార్జెస్ ఫ్రేమ్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఆరు నెలలు గడిచినా దరఖాస్తుల పరిష్కారంలో ఆశించిన స్థాయిలో ప్రగతి కనబడకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని, అవసరమైతే చార్జీలు ఫ్రేమ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. దరఖాస్తు తిరస్కరించిన సందర్భంగా కారణాలను పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, టీఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన

సెక్రటరీ చైతన్య, డిజిఓ యూనియన్ సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘ నాయకులు దీప, కోల రాజేష్ గౌడ్, ఆసనాల శ్రీనివాస్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, శిరీష, కొమురయ్య, రఫిక్, ప్రవీణ్, రాజు, ప్రకాష్ రెడ్డి, యశ్వంత్, సంఘ నాయకులు, అధికారులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

విక్రయిస్తున్నట్లు గమనించిన కమిషనర్ సదరు షాపు యజమానికి పెనాల్టీ తీయాలని ఆదేశించిన నేపథ్యం లో రూ.50 వేలు జరిమానా విధించడం జరిగిందని సి ఎం హెచ్ ఓ తెలిపారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ 120 మైక్రాన్ ల మందం కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ తో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను విక్రయించడం,వినియోగించడం నిషిద్ధం అని బయోడిగ్రేబుల్ సంచు లను వినియోగించాలని నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు భారీ జరిమానాలు విధిస్తామని అతిక్రమిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని ఈ సందర్భం గా కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో డి ఈ సారంగం, ఏ ఈ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన కోసం వ్యాసరచన పోటీలు

**చెన్నారావుపేట, నవంబర్ 13 (జనం సాక్షి):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో సహకారంతో జల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈఓ బైరి సరళ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ హర్షిత పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 181, 14567, 1930 గురించి వివరించారు. షేర్ ఎన్జీవో ప్రశాంతి మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన చట్టం గురించి తెలిపారు. డిసిపియు నుండి శ్వేత మాట్లాడుతూ పోక్సో యాక్ట్ మరియు నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి తెలియజేశారు. బాల్య వివాహాల నిర్మూలించడం గురించి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపేంద్రాచారి మరణం మైత్రి సంస్థకు తీరనిలోటు



**తొర్రూరు, నవంబర్ 7 (జనం సాక్షి)** : తొర్రూరు డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు స్వర్గీయ గజ్జల ఉపేంద్ర చారి ఆకస్మిక మరణం మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ కు తీరని లోటని మంత్రి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారు జినుగ సురేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందిన స్వర్గీయ ఉపేంద్ర చారి కుటుంబ సభ్యులను శుక్రవారం మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి మైత్రి అసోసియేషన్ తరపున 30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సమావేశంలో మైత్రి అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మైత్రి సంస్థ కార్యకర్తలతో పాటు, ఇతర అనేక సేవా కార్యక్రమాలు, వివిధ కుల సంఘాల కార్యక్రమాల్లో ఉపేంద్ర చారి ఎంతో చురుకుగా పాల్గొనే వాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జినుగ విప్లవ రెడ్డి, గడల శ్రీనివాస్, బొల్లు కృపాల్, కుర్ర శ్రీనివాస్, దేవేందర్, గట్టు ప్రభాకర్, గట్టు నాగార్జున, అక్కెర శంకర్, తుమ్మల మల్లేశం, తుమ్మల జనార్ధన్, సాంబరాజు, ఓలేటి వెంకటాచార్యులు, సంపత్ రెడ్డి, కేశెట్టి ప్రవీణ్, సంగ ఉపేందర్, రామగిరి భాస్కరాచారి , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి జోన్ కబడ్డీ సెలక్షన్స్ ఆత్మకూరులో నిర్వహణ

**ఆత్మకూరు, నవంబర్ 13 (జనంసాక్షి):** హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ , జిల్లా కార్యదర్శి ఆకుల సారంగపాణి ఆదేశాల మేరకు హసన్ పర్తి జోన్ పరిధిలో జూనియర్ బాల, బాలికల కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించనున్నారు.హసన్ పర్తి జోన్‌లోని ఆత్మకూర్, దామెర, హసన్ పర్తి మండలాలకు చెందిన క్రీడాకారుల కోసం ఈ సెలక్షన్స్ నవంబర్ 16, 2025 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆత్మకూర్ మండల కేంద్రంలోని జడ్పీ ఎస్ ఎస్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయి. ఈ కార్యక్రమం ఆత్మకూర్ మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బరుపట్ల కిరీటి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. క్రీడాకారులు ఆధార్ కార్డు 10వ తరగతి మెమో జిరాక్స్ కాపీలు తీసుకురావాలని, అలాగే 18-01-2006 తరువాత జన్మించిన వారు మాత్రమే అర్హులు అని నిర్వాహకులు తెలిపారు. సెలక్షన్‌లో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్‌లో పాల్గొననున్నారు. జిల్లా స్థాయి సెలక్షన్స్ నవంబర్ 23, 2025 ఆదివారం రోజున వేలేరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతాయి. ఈ కార్యక్రమానికి హసన్ పర్తి జోన్ చైర్మన్ అట్టిక రవీందర్, జోన్ అధ్యక్షుడు సెక్రటరీ గడ్డం రమేష్, శ్రీనివాస్, పిటి సుభాష్, వాగ్దేవి కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ కిషన్, హసన్ పర్తి మండల ఉపాధ్యక్షుడు సంఘాల రాజు, ఆత్మకూర్ మండల సెక్రటరీ అనిల్ కుమార్ తదితరులు సమన్వయం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, కబడ్డీ అసోసియేషన్ మండల నాయకులు కాడబోయిన రమేష్ యాదవ్, సంగే మహేందర్, నాగెల్లి కిరణ్ హాజరుకానున్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి) :** హనుమకొండ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులు, సెంటర్ల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం, ఎల్కతుర్తి లోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సూరారం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సరైన వసతులు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరి ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ ఇచ్చిన తర్వాతనే సెంటర్ నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

# పాఠశాల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు విజయవంతం చేయండి

**ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్**

**మరిపెడ నవంబర్ 13(జనం సాక్షి) :** రోజున ఎల్టా తెలంగాణ ఎస్సీఈఆర్టీ మరియు భారతి ఫౌండేషన్ వారి సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎజుక్వెస్ట్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు పాఠశాల స్థాయిలో తమ తమ పాఠశాలలో తేదీ 15-11-2025, రోజున నిర్వహించ బడతాయని మహబూబాబాద్ జిల్లా ఎల్టా జనరల్ సెక్రెటరీ బయగాని రామ్మోహన్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరీక్షల ద్వారా విద్యార్థులలో సృజనాత్మక ప్రసంగాలు, ఆంగ్లభాష నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్షలలో 6,7,8 తరగతులను జూనియర్ కేటగిరీగా, 9,10 తరగతులను సీనియర్ క్యాటగరీగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ప్రెస్ క్లబ్ భవనం పాత్రికేయులకు కేటాయించాలి



**మహాదేవపూర్, నవంబర్ 13 (జనంసాక్షి)** మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనము పాత్రికేయులకు కేటాయిం చాలని మండలపరిషత్ ఎంపీడీవో రవీంద్రనాథ్ కు మండల పాత్రికేయులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ. మండల పాత్రికేయులకు మండల పరిషత్ సముదాయంలో నిరుపయోగముగా ఉన్నటువంటి గదిని ప్రెస్ క్లబ్ కు కేటాయించాలని ప్రెస్ క్లబ్ లేకపోవడంతో మండల అధికారుల ప్రకటనలు జిల్లా అధికారుల పర్యటనలకు సంబంధించిన సమాచారం అందకపోవడంతో ప్రజలవద్ద సమాచారం చేరలేకపోవడం వల్ల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని మండల పాత్రికేయులకు ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పాత్రికేయులకు ఇబ్బంది కాకుండా ప్రెస్ క్లబ్ కు ఒక భవనాన్ని కేటాయించాలని ఎంపీడీవోను కోరారు. పాత్రికేయులకు ఇబ్బందులను దృష్టిలోపెట్టుకొని సాధ్యమైనంతవరకు త్వరలోనే ప్రెస్ క్లబ్ ను కేటాయిస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నజీరుద్దీన్ ప్రధాన కార్యదర్శి తూటి చర్లదుర్గయ్య. కోశాధికారి అయితరాజిరెడ్డి. గౌరవ అధ్యక్షులు జామీల్ హైమద్. పాత్రికేయులు. షఫీ .అనిల్. బాపు ఉన్నారు.